

నాలిక కొసతో పెదాలు
తాటిస్తే, అతడి పెదవుల
రుచి నాలికకి అంటినట్లని
పించింది. ఒళ్ళంతా పులు
కింతగా చలించింది.
ఒళ్ళంతా కళ్ళయి వీక్షిస్తున్న కమనీయ దృశ్యం...
గుండె గొంతులో కొట్టాడుతున్న విచిత్ర పరిస్థితి.... లిపి లేని భాషలో
తనువులు రెండూ మాటాడుకుంటున్న విచిత్రమయిన పరిస్థితి. ఆ
అనుభూతి తనకి క్రొత్త కాదు. కాని ప్రతి కదలికలో... కలయికలో
ఏదో కొత్తదనం! ఆడ మగ కలయిక అంటే రెండు కండరాల
రాపిడి కాదు... రెండు మనసుల సమాగమం.
1,725/- రూ
లైనెటిక్ మిక్సి
బహుమతికి
అర్హమైన కథ

ఇప్పుడు ఆమె కూడా దాదాపుగా అదే స్థితిలో వుంది. ఆమె కలల నిండా– కళ్ళ నిండా నిండి వున్న ఆరూపం 'విన్నీ'

విన్నీ– మెడిసిన్‌లో పోస్టుగ్రాడ్యుయేషన్ చేసిన అతడు పిహెచ్‌డి చేశాడు; అంతకు మించి గోల్డ్ మెడలిస్ట్!

'విన్నీ' అని స్నేహితులు ముద్దుగా పిలిచే అతడి అసలు పేరు వినయ ప్రసాద్!

ఊర్మిళ– సగటు స్త్రీ కాదు; ఎం.డి. చేసింది. ఆమెకి అందం వుంది; అంతకు మించిన ఐశ్వర్యం వుంది. ఆమె తన తల్లిదండ్రులకి ఒక్కతే కూతురు. "అమెరికా వెళ్ళే ప్రయత్నం చేగూడదా..." అని ఎవరైనా అంటే, "అమ్మో... నేనే...అమ్మా నాన్నని విడిచిపెట్టి అమెరికా వెళ్ళగలనా!" అంటుంది. ఆమెని విడిచి ఆమె తల్లిదండ్రులు వుండగలరో లేదో లేక తల్లిదండ్రుల్ని విడిచి ఆమె వుండగలదో లేదో తెలియదు గాని ఆ సిటీలో మెడికల్ కాలేజీ లేకుంటే ఆమె డాక్టరయ్యేది కాదు.

అందమయిన ఆడపిల్ల– పైపెచ్చు డాక్టరు– అందునా కోటీశ్వరురాలు పెళ్ళికి వుంటే ఎంతమంది ఎన్ని రకాలుగా కబురంపుతారో, ఆమెకీ అన్ని సంబంధాలు వచ్చాయి. కాని ఆమె వారెవర్నీ చేసుకో లేదు. అందుకు ఆమె చెప్పిన కారణం– వారికి మెంటల్ మెచూరిటీ లేకపోవడమే! వినయప్రసాద్‌ని ఆమె ఇష్టపడడానికి ఇదే అసలు కారణం!

వినయ ప్రసాద్‌కి వ్యక్తిత్వం వుంది–అంతకుమించి జీవితం పట్ల నిర్దిష్టమైన అభిప్రాయాలున్నాయి. అతనికి మెడిసిన్‌లో ఎంత నాలెడ్జి వుందో, మిగతా విషయాల లోనూ అంత నాలెడ్జి వుంది. ఐ.ఎ.ఎస్– ప్రిలిమినరీ ఎగ్జామ్స్‌లో అతడు సెలెక్టు అయినట్టు తెలుసు. తర్వాత ఏమయిందో తెలియదు గాని, అతడు పి.జి. చేశాడు.

విన్నీ–ఊర్మిళ దంపతులయ్యారు.


జీవితం కలలా మారింది. కల జీవితమయింది. కలకి జీవితానికి మధ్య నున్న సున్నిత రేఖ చెరిగిపోయింది.

తమ అన్యోన్య దాంపత్యానికి గుర్తుగా పేగుల్లో చిన్న ప్రాణి పాకుతోంది.

ఆ ప్రాణి ఆడా? మగా?

పూర్తిగా యెదగని అవయవాల చుట్టూ కలలా కమ్ముకున్న ట్రాన్స్‌పరెన్ట్ చర్మం– అనురాగపు సాన్నిధ్య శైతల్యతలో చిన్న బిడ్డ– మంచు ముద్దలా మొహం– విచ్చుకున్న కమలంలోకి, ఆంతర్యం అంతుల్లోకి చొచ్చుకుపోతూ!

– అప్పుడు వినిపించింది టెలిఫోను బజర్ మోత, ఆలోచనల్ని భగ్నంచేస్తూ!



ఫోను చేసింది తన తండ్రే.
"అమ్మా! వినయప్రసాద్ ఇంట్లోవున్నాడా?"
"లేరు డాడీ... హాస్పిటల్‌లో వున్నారేమో"
"నేను ఇప్పుడు హాస్పిటల్ నుంచే మాట్లాడుతున్నాను."
"బయట ఏదో పనుండి వెళ్ళి వుంటారు..."
"బయట పనుండి వెళ్తే ఫర్వాలేదు. కాని ఆ పని పోలీసులకి 'ఇష్టం' లేనిదయితే మనకు 'కష్టం' కలుగుతుంది. మీ ఆయనకి నక్సలైట్లతో సంబంధం వుందని పోలీసుల అనుమానం. అతని మీద నిఘా కూడా వుందట. జాగ్రత్త... అయినా మనకెందు కమ్మా ఆ గొడవలన్నీ"— అంటూ ఆయన పెద్దరికంగా ఏవేవో చెప్పాడు.
ఫోను క్రెడిల్ చేసింది. ఆలోచనలు మరో వైపు మళ్ళాయి.
విన్నీ నక్సలైటా?
జాతీయ – అంతర్జాతీయ రాజకీయాల గురించి చక్కగా మాట్లా డతాడు; విశ్లేషిస్తాడు. ప్రజాస్వామ్య వ్యవస్థలోని బ్యూరోక్రసీని విశ్లేషిస్తాడు.
విన్నీ మాట్లాడుతుంటే – వెన్నెల మాట్లాడుతున్నట్లుంటుంది. ఏది చెప్పినా చాలా ఇంట్రస్టింగ్‌గా చెబుతాడు.
వినేవారికి 'విన్నీ' మాటలు నక్సలైట్‌గా అనిపిస్తాయా?
"సిల్లీ..." అనుకుంది.
ఆ రోజున భోజనం పూర్తి చేసి గార్డెన్‌లో కుర్చీలు వేసుకుని కూర్చున్నాడు విన్నీ— తన కోసం ఎదురుచూస్తూ!
అతడు కూర్చున్న చోటుకి అడుగులేసింది— విశ్శబ్దంగా నవ్వుతూ!
పెదాలతో కళ్ళతో ఆమెనే చూస్తున్నాడు, మవునంగా!
ఒంటి మీద ఖరీదైన అతి సన్నని దేవతాంబరం, వొంటి నుంచి ఇంటిమేట్ సెంట్ పరిమళం!
"ఏమిటి చూస్తున్నారు— అంత పరీక్షగా"
"ద్విజుడు— అని బ్రాహ్మణుడ్ని అన్నారు. ఒక ప్రాణిని తనలో పోషిస్తున్న మరో ప్రాణిని ఏమంటారు?" ఎత్తుగా వున్న ఆమె పొట్ట వైపు చూస్తూ అడిగాడు.
సమాధానంగా చిర్నవ్వింది – సెలయేటి జాలులో ఇసకలో గుల కరాళ్ళు కొట్టుకున్న మెత్తని సవ్వడి.
అతని ముఖం సంతోషంతో కందింది.
"నేను మిమ్మల్ని ఒకటి అడగనా...." అతడి సరసనే కుర్చీలో కూర్చుంటూ అడిగింది.
"ఊ" అన్నాడు; శత సహస్ర తంతుల వీణ కొంటెగా కంపించి నట్లయింది.
"మీరు నక్సలైటా?"
ఈ ప్రశ్నకు అతడు విస్తుబోలేదు. తేలిగ్గా నవ్వేశాడు. నవ్వి, "నీవు కాదా...?" అనడిగాడు.
"ఇంపోర్టెడ్ పెర్ఫ్యూమ్ వాడుతున్న నేను నక్సలైట్‌నా?"
"స్వదేశీ వస్తువుల్నే వాడమన్నది గాంధీగారు. అదీ ఆంగ్లేయులకి వ్యతిరేకంగా..."
"ఈ పెర్ఫ్యూమ్ లగ్జరీ కాదా...?"
"బట్ ఎట్ హూజ్ కాస్ట్— రోజుకి పన్నెండు గంటలు కష్టపడు తున్నావ్... ఎవరి దగ్గరా అక్రమంగా ఆర్జించడం లేదు, వారి అవసరాల్ని అడ్డంపెట్టుకుని డబ్బు గుంజడం లేదు. ఒక మనిషి రోజుకి పది కప్పుల కాఫీ తాగవచ్చు. మరొకడు ఒక కప్పు కాఫీ తాగి... మిగిలిన మొత్తాన్ని సినిమాకి/ షికార్లకి ఖర్చుపెట్టవచ్చు. ఎవరి ప్రయారిటీస్ వారివి. ప్రతి వ్యక్తీ తన అవసరాల కోసం కష్టపడుతున్నాడా... లేదా... అతడి ఆర్జన సక్రమమా, అక్రమమా అన్నదే ముఖ్యం. సక్రమ సంపాదనని నీ ఇష్టమొచ్చిన రీతిలో ఖర్చు పెట్టుకో... ఇందాక నన్ను ఓ ప్రశ్న అడిగావు. 'నీవు నక్సలైట్‌వా?' అని. పేషెంట్ ఫీజు ఇవ్వలేనివాడయితే ఫీజు తీసుకోను; నా దగ్గర శాంపిల్స్ వుంటే వాటిని పేషెంట్స్‌కి ఇస్తాను. పేషెంట్ కద లలేని స్థితిలో వుంటే నేనే పేషెంట్ దగ్గరికి వెడతాను. పేషెంట్ కులం— మతం-రాజకీయ సిద్ధాంతాలు— నమ్మకాలు నాకు అనవ సరం. ఒక డాక్టరుగా నేను అవసరానికి అటెండ్ అవుతాను. తీరిక సమయాలలో సాహిత్యం— సమకాలీన సాంఘిక, రాజ కీయ పరి స్థితులపై అవగాహన వున్నవారు తారసపడితే మాట్లాడతాను. అదీ నాకు ఇంట్రెస్టు వున్న సబ్జెక్టు కాదు. వారికి ఇంట్రెస్టు వున్న సబ్జక్టు"

* * *

ఊర్మిళ – నిండు గర్భిణి!
డెలివరీ టైమ్...
తన పక్కనే వుండి డెలివరీ చేయిస్తానన్న 'విన్నీ' ఎక్కడికి వెళ్ళాడో తెలియడం లేదు. తండ్రిని అడిగితే, "ఎక్కడికి వెళ్ళాడో తెలుసుకుంటానమ్మా..." అంటాడే గాని చెప్పడు.
డెలివరీ అయింది— బాబు.
డెలివరీ అయిన వారం రోజులకి చెప్పారు: ఎన్‌కౌంటర్‌లో డాక్టర్ వినయప్రసాద్ చనిపోయాడని!
విషాదం ఆమెని సుడిగాలిలా వుక్కిరి బిక్కిరి చేసింది. దుఃఖం పూడ్చివేసిన గొంతులో ఆమె వేసిన కేక మునిగిపోయి గుండెల్లోకి జారి, భీకరంగా ధ్వనించి విషణ్ణంగా కరిగిపోయింది. తలగడలో ముఖం దూర్చి వెక్కి వెక్కి ఏడ్చింది. జుట్టు పీక్కుంది. కణతలు గట్టిగా నొక్కుకుంది. ఉండలా చుట్టుకుని పడుకునుంది.
కాలమే కొన్ని గాయాలు మాన్పుతుంది.

* * *

చరిత్ర పుటల్లో డాక్టరు వినయప్రసాద్ తీవ్రవాదిగా ముద్రపడ్డాడు. బాబుకి నాలుగేళ్ళు. అచ్చీ తండ్రి పోలికలే. తండ్రి మరణం ఆ పసివాణ్ణి ఎక్కడ ప్రభావితం చేస్తుందోనని ఊర్మిళ తండ్రి ఆ పసివాణ్ణి తీసికెళ్ళి— రాష్ట్రేతర ప్రాంతంలో పబ్లిక్ స్కూలులో చేర్పించాడు.
ఇక్కడ ప్రారంభమయింది అసలు సమస్య.
ఊర్మిళ— పేరు ప్రఖ్యాతులున్న డాక్టరు. పైపెచ్చు అందగత్తె. అంతకు మించి ఐశ్వర్యవంతురాలు. పిల్లవాడు తాత పెంపకంలోనే పెరుగుతాడు.
అటువంటి లేడీ డాక్టర్ని పెళ్ళాడితే ప్రాక్టీసు పెరగడమే కాదు... ఆస్తి కూడా వస్తుంది.
సానుభూతి పేరుతో పెళ్ళికి వత్తిడి పెరిగింది.
మరో వైపు— అమర వీరుడు డాక్టర్ వినయ్ ప్రసాద్ భార్యగా అన్నల ఆదరణ! ఉద్యమంలో చేరమని వత్తిడి.

* * *

ఎవరో పిలిచారని విరసన—
ఎవరో పిలవలేదని విరాశ—
ఏమీలేవు; వీటన్నిటికీ అతీతంగా 'ఇజాల'కు అందనంత దూరంగా ఊర్మిళ!

అప్పుడే నిద్ర నుంచి లేచిన నేత్రాలలో విశ్వలత;

వికసించి రాలిపోయే పుష్పపు తుది పరిమళం;

రస్పైక జ్వాలలో కాల్చిన మహత్తర క్షణాలు; వెచ్చగా కాల్చేసిన చలికాలపు 'విప్లీ' కౌగిలి;

ఈ మనుషుల అల్పత్వాన్నీ, అజ్ఞానాన్నీ చూస్తుంటే కోపం రావడం లేదు; జాలి! ఎక్కడో హృదయాంతరాలలో కోత!

స్మృతుల శిఖరాల మీదికి వెళ్ళిపోయిన రూపు, వినీల సాంద్ర గాఢానురాగం క్రమ్మిన క్షణాలు ఈ మనుషులకి దూరంగా పొమ్మని తొందరపెడ్తున్నాయి; ఎక్కడో మారుమూల ప్రదేశానికి వెళ్ళిపొమ్మని దారి చూపుతున్నాయి.

జనారణ్యం నుంచి దండకారణ్యానికి ప్రయాణం కట్టింది ఊర్మిళ.

ఇక్కడే ఆమె మరో పెద్ద పొరపాటు చేసింది.

అరణ్యాలలో క్రూరమృగాలుంటాయని భయపడతారందరూ. కాని అంత కుమించిన- భయంకర మయిన మనుషులు తిరుగుతుంటారు. అడవులు అనగానే మనకి కోయలు స్ఫురణకొస్తారు. నాగరిక ప్రపంచానికి దూరంగా అడవిలో దొరికే వాటితో బ్రతికేవారి కోసం ప్రభుత్వం చేపట్టే సహాయ కార్యక్రమాలు గుర్తొస్తాయి. ప్రభుత్వం వారికి పంచి ఇచ్చిన భూములు స్ఫురణకొస్తాయి. వారి పేరమున్న భూముల్ని తక్కువ రేటుకి కొనేసి వారి భూముల్లో వారినే కూలీలుగా పని చేయిస్తున్న దోపిడీదార్లు ఆ అడవుల్లోనే వున్నారు; ఆ అడవుల్లో కోయలతో నల్లమందు వగైరా పండించి డబ్బుపంట చేసుకుంటున్నవారూ ఆ అడవుల్లోనే వున్నారు; చందనం వగైరా ప్రకృతి సంపదని అరణ్యాల మ... బయటకు తరలించడానికి ఆ కోయల్ని కూలీలుగా వాడుకుంటున్న స్మగ్లర్లూ ఆ అడవులలోనే వున్నారు; ప్రభుత్వం వారికోసం ప్రారంభించిన సంక్షేమ కార్యక్రమాల్ని అమలుచేయడానికి వచ్చిన ప్రభుత్వ అధికార్లూ ఆ అడవుల లోనే వున్నారు; దోపిడీకి గురవుతున్న గిరిజనులను ఆదుకోవడానికి కంకణం కట్టుకున్న అన్నలూ ఆ అడవిలోనే వున్నారు; ఆ అన్నలను అణచివేయడానికి నియోగింపబడ్డ పోలీసులూ అక్కడే వున్నారు.

ఆ డాక్టరమ్మకి తెలియదు- తాను ఎంతటి భయంకరమయిన వాతావరణంలోకి అడుగుపెట్టిందీ!

ఆ గిరిజనుల చదువుకోసం ప్రభుత్వంవారిచ్చే పుస్తకాలు- భోజనం- దుస్తులు వారికి చేరడం లేదు; హాస్పిటల్‌లో మందులయితే సరేసరి!

'విప్లీ' అభిప్రాయాలకు- ఆశయాలకు దూరంగా తాను వుండాలని; తన బిడ్డను వుంచాలని అనుకున్నది. నాగరిక భేషజాలకు దూరంగా అడవితల్లి ఒడిలో అమాయక కోయల మధ్య కాలం గడపాలని వచ్చింది. వారి పేదరికాన్ని, అమాయకత్వాన్ని అసరాగా తీసుకొని స్మగ్లర్లు- భూకామందులు ఏ విధంగా వార్ని దోచుకుంటున్నదీ చూసింది. "విముక్తి" పేరుతో అన్నలు వారిని ఏ విధంగా తమ ఉద్యమానికి ఊతంగా వాడుకుంటున్నదీ గమనించింది. అన్నిటినీ మించి పేదరికం- అజ్ఞానం వలన ఆకులు అలములు తిని వారు ఏఏ వ్యాధులకి గురవుతున్నదీ గ్రహించింది. ముందుగా వారి ఆరోగ్యాన్ని సరిదిద్దే ప్రయత్నంగా గూడెం గూడెంకి, గడప గడపకి వెళ్ళింది. ఏవి తినవచ్చో, ఏవి తినగూడదో చెప్పింది. ఆ విధంగా వారితో సఖ్యత పెంచుకుంది. స్మగ్లర్లతో చేయి కలిపినందున అరణ్యసంపద ఎంతగా రోడ్లు దాటుతున్నదీ ఎడ్యుకేట్ చేసింది.

కోయలతో ఆమెకి ఏర్పడిన సాన్నిహిత్యం అన్నల దృష్టినే కాదు, అధికారుల దృష్టినీ ఆకర్షించింది.

అమరవీరుడు 'విప్లీ' భార్యగా అన్నలు ఆమెను అభిమానించడం ప్రారంభించారు. తమ ఉద్యమ లక్ష్యాన్ని వారికి ప్రబోధించమని కోరారు. దానికి ఆమె ఇచ్చిన సమాధానం ఒక్కటే! "ఏ ఉద్యమానికయినా ఓ లక్ష్యం వుంటుంది. ఆ ఉద్యమ లక్షణాలు, లక్ష్యాలు తెలియకుండా ఆ ఉద్యమంలో ఎవరు పాల్గొన్నా ఆ ఉద్యమం అంతిమ విజయం సాధించే వరకు కొనసాగదు. ముందు వార్ని ఎడ్యుకేట్ చేయండి. తర్వాత వారి నిర్ణయమేదో వారు ఆలోచించుకునే అవకాశం ఇవ్వండి. అంతేగాని మన సిద్ధాంతాలు, మన అభిరుచులు వారిపై రుద్దవద్దు"

– ఆమె సమాధానమే ఆమెని వారికి దూరం చేసింది.

అన్నలు పదే పదే ఆమెను కలుసుకోవడం; ఆమె గడపగడపకీ వెళ్ళడంతో పోలీసుల దృష్టి ఆమెపై పడింది. ఆ గిరిజనుల కోసం ప్రారంభించిన హాస్పిటల్స్, స్కూల్స్ స్టాఫ్ ఆమె ప్రమేయం లేకుండానే ఆమెకి శత్రువులయ్యారు. స్మగ్లర్స్ సంగతి సరేసరి!

ఈ నేపథ్యంలో ఆ క్యాంపుకి కొత్త సి.ఐ. వచ్చాడు. 'విప్లీ'ని ఎన్‌కౌంటరు చేసింది అతడే. ఇప్పటికి దాదాపుగా నూటముప్ఫయ్ మందిని ఎన్‌కౌంటరు చేసిన ఆ సి.ఐ. అక్కడ వున్న అన్నలను అణచివేయడానికి ప్రత్యేకంగా నియమింపబడ్డాడు. తాను ఎన్‌కౌంటరు చేసిన విప్లీ భార్య అక్కడే వుందన్న విషయం తెలియగానే ఆమెపట్ల అతడికి ఆసక్తి పెరిగింది; ఆమెని చూసిన తర్వాత ఎలాగయినా ఆమెని అనుభవించాలి అన్న కోరిక కలిగింది.

పులిని వేటాడిన వేటగాడు ఆ పులి చర్మాన్ని, గోళ్ళని ఒలిపించి తెచ్చుకుంటాడు. అదొక ఆనందం. ఆ సి.ఐ.ది కూడా అదే ఆనందం! తాను ఎన్‌కౌంటరు చేసిన డాక్టరు భార్యతో కాపురం చేయాలని! అడవికి రాజు-మృగరాజు అంటారు; అది పొరపాటు- ప్రస్తుతం తానే ఆ అడవికి రాజు! ఆ అహంతోనే ఆ రాత్రికి రమ్మని కబురంపాడు.


ఆ వార్త వినగానే ఆమె ఆవేశపడలేదు. చీకటి పడిన తర్వాత అతడినే అక్కడికి రమ్మని సమాధానం పంపింది.

ఊహించని ఆహ్వానమది, అతడికి. రెట్టింపు ఉత్సాహంతో చీకటిపడిన తర్వాత వెళ్ళాడు. తన హోదా, దర్పం ప్రదర్శించా ని ఖాకీ యూనిఫారంలో వెళ్ళాడు.

లోపల కిరసనాయిలు దీపం వెలుగుతోంది.

చీకట్లో జాబిల్లిలా- ఊర్మిళ.

ఆమె అందాన్ని చూసి మోహంతో తట్టుకోలేకపోయాడు; ఒంటిమీదున్న ఖాకీ షర్టు తీసి టేబుల్ మీదకి విసిరేశాడు. ఆ తర్వాత బెల్టు- బెల్టుతో పాటు ప్యాంటు!



టేబుల్‌మీద నుంచి షర్టు, ప్యాంటు జారి క్రింద పడ్డాయి.

ఆ దృశ్యాన్ని చూసిన ఊర్మిళ తట్టుకోలేకపోయింది. తటాలున వచ్చి నేలమీద పడిన యూనిఫారం తీసి పొందికగా వంకెకి తగిలించింది. అప్పుడు అన్నది- "ఇన్‌స్పెక్టరుగారూ! మీకు ఇక్కడ లభించే గౌరవం, హోదా మీకు కాదు; ఈ యూనిఫారంకి. మీ షర్టుకి వున్న ఈ మూడు సింహాలకి- బ్యాడ్జీలకి జాతి యావత్తూ శిరసు వంచి నమస్కరిస్తుంది. అటువంటి యూనిఫారంని మీరు అలక్ష్యంగా విసిరేశారు. వీటి విలువ తెలిసిన ఏ పోలీసు అధికారి భార్యా తన భర్త యూనిఫారంకి తానే బ్యాడ్జీలు అలంకరిస్తుంది; వాష్ చేయ బోయే ముందు తానే తీస్తుంది. ఈ యూనిఫారం వున్నంత వరకే ఆ వ్యక్తికి విలువ-గౌరవం. అటువంటి యూనిఫారంని విసిరేసి మీ గౌరవాన్ని, విలువని మీరే తీసేసుకున్నారు. ఓ పవిత్ర కర్తవ్యంతో కుటుంబాన్ని విడిచి అడవిలో మకాం చేసిన మీపట్ల మీ డిపార్ట్‌మెంటుకి ప్రత్యేక గౌరవం వుంది. ఎన్‌కౌంటరులో మీరు మీ ప్రత్యర్థిని చంపడానికి ఎంత అవకాశం వుందో, మీ ప్రత్యర్థి మిమ్మల్ని చంపడానికీ అంతే అవకాశం వుంది. కనుక మీ ఇల్లాలు, మీ పిల్లలు మీ కోసం ఎంతగా ఎదురుచూస్తారో- మీ కోసం ఆ దేవుడ్ని ఎంతగా పూజిస్తారో గుర్తుచేసుకోండి. నా భర్త ఐ.ఎ.ఎస్. ప్రిలిమినరీస్ పాసయి కూడా మెడిసిన్‌కే అంకితమయ్యాడు. ఎందుకో తెలుసా? గవర్నమెంటు ఆఫీసరుగా తన జాబ్‌కి న్యాయం చేయలేనేమో! అని. అటువంటి వ్యక్తికి భార్యని అయి నందుకు గర్వ పడుతున్నాను. నా బిడ్డ రాజస్థాన్‌లో చదువుకుంటున్నాడు. వాడు మిలటరీ ఆఫీసర్ కావాలని నా ఆశ. నా బిడ్డని చూసి నేను గర్వపడే రోజు కోసం ఎదురుచూస్తున్నాను. కాని, ఒంటిమీద ప్యాంటు షర్టు లేకుండా ఇలా నిలబడి వున్న నిన్ను మీ అమ్మగారో/మీ శ్రీమతో/మీ పిల్లలో చూస్తే ఏమనుకుంటారు? ఎవరో ఎందుకు- మీ వెనుకనున్న కిటికీ తెరచి బయటకు చూడండి. ఎంతమంది కోయలు వున్నారో! మిమ్మల్ని ఇలా చూస్తే రేపటి నుంచి వారు మిమ్మల్ని గౌరవిస్తారా? వెళ్ళండి- అర్జంటుగా వెనుక నుంచి వెళ్ళిపోండి".

తర్వాత ఆ సి.ఐ. కాలాన్ని వృథా చేయలేదు. ప్యాంటు, షర్టు తీసుకొని ఈతాకుల దడి దూకి పారిపోయాడు.

పులి ప్రమాదమయింది. దెబ్బతిన్న పులి మరీ ప్రమాదమయింది. మనిషి రక్తం రుచి చూసిన మేనీటర్‌ని పట్టుకోవడం చాలా కష్టం.

డాక్టర్ ఊర్మిళని దెబ్బతీయడానికి సమయం కోసం ఎదురుచూడసాగాడు.

బుల్లెట్ దెబ్బలతో చావుబతుకుల మధ్యనున్నాడతడు.

అతడు నక్సలైటా? కాదా? ఏ గ్రూపువాడు? అని ఆలోచించటం లేదామె.

అతడు చావుబతుకుల మధ్యనున్న పేషెంట్. తానొక డాక్టరు. అంతే!!

అది పోలీసుల దృష్టికి వెళ్ళింది.

ఊహించని విధంగా పోలీసులు ఆ క్లినిక్‌పై దాడిచేశారు. డాక్టరు ఊర్మిళను అరెస్టు చేశారు.

ఆ క్లినిక్‌లో తీవ్రవాద సాహిత్యం, బాంబులు కూడా దొరికాయి. పర్యవసానం ఆమెను తీవ్ర వాదిగా ముద్రవేసి పోలీసులు తీసుకుపోయారు. ఆమెమీద కేసు బనాయించారు. కోర్టులో దోషిగా నిలబెట్టారు.

అది ప్రాసిక్యూషన్‌వారు డాక్టరు ఊర్మిళపైన మోపిన అభియోగం.

"నాకు ఏ లాయరు సహాయం అక్కరలేదు. నేను నిస్సహాయురాలిని కాదు. అనాధను అంతకంటే కాదు. నామీద తీవ్రవాదినని అభియోగం మోపిన వారినే ఒక్క క్షణం ఆత్మపరిశీలన చేసుకోమనండి- యువర్ ఆనర్ నిరపరాధిని అపరాధిని చేస్తారో! నిర్భయంగా న్యాయాన్వేషణ చేస్తారో అంతా మీ చేతుల్లో వుంది. మీరిచ్చే తీర్పుపైనే నా భవిష్యత్తును ఏ విధంగా మలచుకోవాలో- అంటే సేవాతత్పరతతో డాక్టరుగానా- కాకుంటే తీవ్రవాద ముద్రతో శాశ్వతంగా అజ్ఞాతంలోకి వెళ్ళిపోవడమో! ఏదో ఒక నిర్ణయం నేను తీసుకోవాలిగా..."


బహుమతులు అందజేస్తున్నవారు

YOU JUST CAN'T DIGEST UNLESS YOU MIX 'N' GRIND



**Highlights**

- *450 Watts*
- *Motor - ISI standards*
- *Blades and jars of top grade stainless steel*
- *Double locking system*
- *Overload protection*
- *3 jars for different operations.*



PRASAD & RK

MARKETED BY

**KINETIC MARKETING ASSOCIATES**

**7-65, Adj. PETROL PUMP**

**HABSI GUDA, HYDERABAD- 500 007**

Phone No: 852997

**KINETIC**

KITCHEN MACHINE

డాక్టరు ఊర్మిళ ముగించింది.

క్రిక్కిరిసిన ప్రజలతో కోర్టు ఆవరణ-

భారీబందోబస్తు వదుమ ఆమె-

జడ్జిమెంటు ఏమిటో?

"డాక్టర్ ఊర్మిళ జిందాబాద్.. న్యాయం నిద్రపోదు. అన్యాయాన్ని ప్రతిఘటిస్తాం..." గిరిజనుల నినాదాలతో కోర్టు హాలు దద్దరిల్లిపోతోంది.

ఖాకీల గుండెల్లో కలవరం పుట్టింది. మనిషిలో మనీషి మేల్కొనే సమయం ఆసన్నమయింది. న్యాయమూర్తి ధర్మసందేహంలో పడిపోయాడు.

## తీవ్రవాది ఎవరు?

ఓ ఫేమస్ సైకియాట్రిస్ట్ విశ్లేషణ!

# తీవ్రవాది కానివారంటూ మనలో ఎవరూ లేరు

ఈ విషయాన్ని విశ్లేషించేముందు ఆసక్తికరమైన ఓ సంఘటన చెబుతాను. విజయవాడలో లయోలా కాలేజీ వుంది. అక్కడ 'ఆరుల్‌నగర్' అని వుంది. అక్కడ వున్న వారంతా వెనుకబడినవారే. అరుల్- అనే ఆయన తమిళియన్! క్రిష్టియన్ బ్రదర్. అక్కడ నివసిస్తున్న బదుగువర్గాలవారికి ఇళ్ళ స్థలాలు ఇప్పించాలని వారందర్నీ ఆర్గనైజ్ చేశాడాయన. ప్రభుత్వ అధికార్లకి- మంత్రులకి ప్రభుత్వ బంజరు భూముల్లో ఇళ్ళ స్థలాలు ఇప్పించవలసిందిగా దరఖాస్తులు పెట్టించాడు. ఎవరికి వారే వాగ్దానాలు చేస్తున్నారుగాని ఇళ్ళ స్థలాలు దానం చేయడం లేదు. దానితో విసిగిపోయిన ఆయన లయోలా కాలేజీకి సంబంధించిన కొంత పొలాన్ని చూపించి 'ఇక్కడ మీరు ఇళ్ళేసుకోండి' అని చెప్పాడు. అప్పుడు మొదలయింది అసలు సమస్య- ఎవరికివారే రోడ్డుపక్కన ఇళ్ళ స్థలం రావాలని, పెద్దది కావాలని గొడవ పెట్టుకోవడం ప్రారంభించారు. ఒకరు ఆక్రమించిన స్థలాన్ని రెండవవారు మరుసటి రోజున దురాక్రమణ చేయసాగారు. బ్రదర్ అరుల్ పరమ ఆస్తికుడు. ఆ సమయంలో దేవుడే వచ్చి తనకి సాయం చేయాలి- అనుకున్నాడు బ్రదర్ అరుల్. ఆ ప్రాంతంలో నక్సలైట్స్ కూడా తిరిగేవారు. ఓ నక్సలైట్ అక్కడికి వచ్చాడు. ఈ నక్సలైట్ పరమ నాస్తికుడు. దేవుడ్ని నమ్మే బ్రదర్ అరుల్‌కి దేవుడ్ని నమ్మని నక్సలైట్ అండ అయ్యాడు. "బ్రదర్ చెప్పినట్లు వినండి- లేకుంటే కాళ్ళు విరిస్తాను" అని హెచ్చరించాడు ఆ అన్న. దానితో చీటీలు వేసి, డ్రా తీసి అందరికీ ఇళ్ళ స్థలాలు పంచిపెట్టాడు బ్రదర్ అరుల్. ఆ విధంగా అక్కడ వెలసిన కాలనీకి "అరుల్ నగర్" అని పేరుపెట్టారు. ఇది కాదు అసలు విశేషం. నక్సలైటు కూడా దేవునికి దణ్ణం పెట్టడం! అక్కడ ఇళ్ళయితే వచ్చాయి. కాని తాగడానికి నీళ్ళులేవు. మునిసిపాల్టీవారి వాటర్ రాదు- అప్పట్లో! బావి తవ్వడానికి ప్రయత్నించారు. నీళ్ళు పడలేదు. దానితో అంతటా నిరాశ నిస్పృహ. "ఇహ దేవుడే దిక్కు" అని బ్రదర్ అరుల్ ఆ భగవంతుడ్ని ప్రార్థించడం మొదలుపెట్టాడు. బ్రదర్‌తో పాటు మిగిలినవారూ- నాస్తికుడయిన ఆ నక్సలైట్ కూడా దేవుడ్ని ప్రార్థించి కొబ్బరికాయ కొట్టాడు. బావి త్రవ్వారు. అక్కడ నీళ్ళు పడ్డాయి. ఇప్పటికీ విజయవాడలో క్రీస్తురాజపురంని అంటిపెట్టుకుని 'అరుల్‌నగర్' వుంది.

– ఇది ఎందుకు చెప్పానంటే క్రీస్తు పేరుతో జరిగినా, అన్నల పేరుతో జరిగినా, మరొక రూపంలో జరిగినా ప్రజలకి "మంచి" అనేది జరగాలి. ఏ మతం చూసినా- సోషలిస్టు సిద్ధాంతాలు కనిపిస్తాయి. లేనివారికి దానం చేయమనే ప్రతి మతమూ చెబుతుంది; హింసని విడనాడమనే ప్రబోధిస్తుంది. మతమనేది మూఢవిశ్వాసంగా మారనంత కాలం మంచిదే!

డా॥ ఇండ్ల రామసుబ్బారెడ్డి

M.D. (PSYCH.), D.P.M. (NIMHANS), F.I.P.S.

**PSYCHIATRIST**

VISHNUVARDHANARAO STREET, SURYARAOPET,
VIJAYAWADA – 520 002.



ముఖ్యంగా ఈ కథలో విశ్లేషించదగింది 'తీవ్రవాది'.

మనలో తీవ్రవాది కానివారంటూ ఏ ఒక్కరూ లేరు. జీవితంలో చాలా సందర్భాలలో మనం 'రియాక్ట్' అవుతాం. ఉదాహరణకు- బస్‌స్టాపులో సిటీ బస్ ఆపకుండా వెళ్ళిపోయారనుకోండి, రోడ్డు రవాణా సంస్థవారిని తిట్టుకుంటాం. కూరగాయల కోసం మార్కెట్‌కి వెళ్ళామనుకోండి- వారు చెప్పిన ధర తగ్గకుంటే అక్కడా తిట్టుకుంటాం. ఆఫీసులో బాస్ సెలవు మంజూరు చేయకున్నా/ సాయంత్రం ఎక్కువసేపు పని చేయించినా తిట్టుకుంటాం. "నాకే గనక అధికారం వుంటే...", "నా చేతిలో రివాల్వర్ గనక వుండివుంటే..." అని మనం చాలాసార్లు అనుకోవడం కద్దు! "వెధవ ఉద్యోగం.. వాడూ.. రెజిగ్నేషను లెటరు రాసి మొహాన కొడదామనుకున్నాను కానీ.." అంటూ ఆగిపోతారు. ఆ "కానీ..." అన్నదానికి చాలా అర్థం వుంది; ఆ "కానీ.." వెనుక చాలా కథ వుంది.

మనతో చాలామంది చాలా సందర్భాలలో ఈ వ్యవస్థమీద/ వ్యక్తుల మీద తిరుగుబాటు చేస్తాం. అయితే ఆ తిరుగుబాటు మానసికమయిందే. ఆచరణలో పెట్టం. అందుకు కారణం లేక పోలేదు- మనపై ఆధారపడిన తలిదండ్రులు, భార్యాబిడ్డలు, చదువుకుంటున్న తమ్ముడు, పెళ్ళి కావలసిన చెల్లెలు వగైరా వగైరా... .. కుటుంబపరమైన/వ్యక్తిగతమైన/సంఘపరమైన బరువు బాధ్యతలు మన మీద వుంటాయి. మన అవసరం/మన సంపాదన అవసరం/మన కుటుంబానికి వుంటుంది. ఈ అవసరాలు మనలోని తిరుగుబాటుదారుడ్ని/ తీవ్రవాదిని మెడపట్టి అణచివేస్తాయి. ఆ బరువు బాధ్యతలు లేని రోజున మనలోని తీవ్రవాది తలెగరేస్తాడు. మన మీద వున్న బరువు బాధ్యతలు ఒక సందర్భంలో ఆ తీవ్రవాది పీకనొక్కేస్తే, మరికొన్ని సందర్భాలలో ఆ తీవ్రవాది మనల్ని ఆ బంధాల నుంచి బయటపడేసి, వాటి గురించి ఆలోచించనీయకుండా చేసి మనల్ని ముందుకు నడుపుతాడు.

పీత కష్టాలు పీతవి- అన్నట్టు ఎక్కడికి వెళ్ళినా యాంటీసోషల్ ఎలిమెంట్స్/ ఇగ్నోరెంట్ పీపుల్ వుంటారు. అమాయకత్వం, అశక్తత ప్రతిచోటా దోపిడీకి గురవుతూనే వుంటాయి. ఆ దోపిడీకి గురవుతున్న ప్రతి వ్యక్తీ "తీవ్రవాది" గానే మారిపోతాడు. కాకపోతే అతడిపై నున్న బరువు బాధ్యలు అతడ్ని పరిస్థితులతో రాజీపడేలా చేస్తాయి. అంతే!!